W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

10-6-2025



## విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖన్


విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు.

# సమాజ నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం

## వచ్చే బడ్జెట్లో జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు

### ప్రజల ఎజెండానే చట్టంగా చేసి పరిపాలన సాగిస్తున్నాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, మహా

వచ్చే బడ్జెట్లో రాష్ట్రంలోని జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అవకాశాలు పెరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి సమ సమాజం స్థాపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల ఎజెండానే చట్టంగా చేసి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అన్నారు.

05



## పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమ వారం మంత్రి, ఏదులా పురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

02



## నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి

### మంత్రి సీతక్క

నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.



# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

## సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం రూరల్, మహా: పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో 94 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం- సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆటో నగర్- పొన్నేకల్ డొంక వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రెండు పడకల గృహం అప్పగింత ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. పోలేపల్లి గ్రామంలో పోలేపల్లి నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ ఎన్.ఎస్. కెనాల్ లాక్స్ వరకు 2 కోట్ల 86 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలం తెల్లారుపల్లి గ్రామం ఎస్సీ నివాస ప్రాంతంలో 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న 11 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎల్. బాబు, భారతి దంపతుల ఇంటి నిర్మాణానికి భూమి పూజలు చేసి, త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, వెంట వెంటనే డబ్బులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెల్దారుపల్లిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 50 లక్షలతో నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, వీటిని మరో 10 రోజులలో పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 81 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లను గ్రామంలో నిర్మించామని మంత్రి గుర్తు చేశారు. ముత్యాలమ్మ గుడి నుంచి దోబిఘాట్ వరకు, ఖమ్మం నుంచి కోదాడ తెల్దారుపల్లి, తెల్దారుపల్లి నుంచి రాముడి చెరువు, తెల్దారుపల్లి నుంచి తల్లంపాడు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయలతో 4 రోడ్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### 81 లక్షలతో రోడ్డు మరమ్మత్తులు

81 లక్షల రూపాయలతో ఖమ్మం నుంచి తెల్దారుపల్లి వరకు రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేసామని అన్నారు. 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశామని, నీటిపా రుదల శాఖ సంబంధిత రెండు పనులు పూర్తి చేశామని త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించామని అన్నారు.

### అమలవుతున్న సంక్షేమ పథకాలు

ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం గతంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ నూతనంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా 12 వేల రూపాయలకు పెంపు, 21 వేల కోట్ల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

### 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

గ్రామంలో 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గత పాలకులు విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందని, పేదలకు అండగా ఉండే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు.



# నాయకన్ గూడెంలో ముమ్మరంగా బడిబాట

**కూసుమంచి, జూన్ 9, మహా:** మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతున్నది. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య తో పాటు ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, మీ పిల్లవాడి పూర్తి బాధ్యత తీసుకొని చక్కనైన విద్యను అందిస్తామని హామి ఇస్తున్నారు. ప్రతి పిల్లవాడి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివిస్తామని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నాయని ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా నాలుగో తరగతిలో గురుకుల 100 శాతం సీట్లను పొందారని వివరించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మీ పిల్లల్ని గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గత నాలుగు రోజుల నుండి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ వీధి వీధికి పాఠశాల ఉపాధ్యాయులు తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. బడిబాటలో భాగంగా నాయకన్ గ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో గ్రామంలోని ఆరవ తరగతి విద్యార్థులను చేర్పించుకొనుటకై బడిబాటను సాగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సయ్య, బాబు,రాజకుమారి,రూప మొదలైన వారు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖన్





ఖమ్మం,మహా: విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు. పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.



## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మహా):** మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అలీంకో వారి సౌజన్యంతో సామాజిక అధికారిత శివిర్ దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం తెలంగాణ స్కూల్ పాత కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, దివ్యాంగులు వారి తెలివితేటలతో, వారి సామర్థ్యాన్ని బట్టి పనులు చేసుకోని అన్ని రంగాలలో రాణించాలని, వారి దినచర్యలో భాగంగా ఈ సహాయ ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాలని అన్నారు. గత అక్టోబర్ నెలలో జిల్లాలోని గుండాల, భద్రాచలం, అశ్వరావుపేట, ఐ.డి.ఓ.సి. పాల్వంచ ప్రదేశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరము నిర్వహించడం జరిగింది. ఎంపికైన 440 మంది దివ్యాంగులకు 1057 సహాయ ఉపకరణాలు(విలువ 1.11 కోట్లు) పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, సిపి చైర్స్, చంక కర్రలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో బి.నాగ లక్ష్మి , డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, సిడిపిఓ పద్మశ్రీ, ఐ.ఈ.డి శ్రీరామ్, టి.వి.పి.ఎస్. అధ్యక్షుడు సతీష్, డి.సి.పి.ఓ.హరి కుమారి, సఖి అడ్మిన్ శుభ శ్రీ, హబ్ కోఆర్డినేటర్ రూప, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



# టిప్పర్ కిందకు దూసుకెళ్లిన వీఆర్ఎ

**నేలకొండపల్లి, జూన్ 9 మహా:** విధి నిర్వహణ కోసం వెళ్తుండుగా... వీఆర్ఎ ప్రమాదవశాత్తు ఓ టిప్పర్ కిందకు దూసుకెళ్లాడు... తీవ్ర గాయాలు కావటంతో ఖమ్మం తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన గ్రామ రెవిన్యూ సహాయకులు (వీఆర్ఎ) పర్వత రాముడు తహశీల్దార్ కార్యాలయం కు విధి నిర్వహణ లో భాగంగా టీవీఎస్ (ఎక్స్ ఎల్) పై వెళ్తున్నారు. స్థానిక పవర్ ప్లాంట్ సమీపంలో మూలమలుపు వద్ద ఓ టిప్పర్ రివర్స్ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో టిప్పర్ కింద కు దూసుకెళ్లింది. తృటిలో పెనుప్రమాదం తప్పింది. అటు గా వెళ్తున్న బాటసారులు గమనించి కేకలు వేయటంతో టిప్పర్ డ్రైవర్ అప్రమతం కావటంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. తీవ్ర గాయాలైన రాముడు ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ

**తల్లాడ, జులై 09( మహా):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల సొంతింటి కలను తీర్చాలనే నేపథ్యంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను సోమవారం లబ్ధిదారులకు అందించారు. గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులు గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, పొన్నం కృష్ణయ్య, దుగ్గినేని వెంకటయ్య చేతుల మీదుగా అందించారు. గ్రామంలో సుమారు 40 మంది పేదలకు పట్టాలు అందించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు, లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలను త్వరత గతిన పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోవిందు సురేష్, గోగుల రాఘవ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## సీతారామ జలాలను భద్రాద్రి జిల్లాకు అందించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మహా):** సీతారామ ప్రాజెక్టు జలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతాంగానికి అందించాలని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తాసిల్దార్ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను భద్రాద్రి జిల్లా రైతాంగానికి అందించాలని కోరారు. ముగ్గురు మంత్రులు ఉండి స్థానిక రైతాంగానికి సాగునీరు ఇవ్వకపోవడం జలదోపిడి అవుతుందని చెప్పారు. జిల్లా రైతులకు సాగునీరు ఇచ్చాకే ఇతర ప్రాంతాలకు తరలించాలని హితవు పలికారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయాలన్నారు. 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కాక వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఏడాదిన్నర కాలం పూర్తయిందని, 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా పార్టీ పక్షాన ప్రజల పక్షాన నిరంతరం



పోరాడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ప్రసాద్, తొగరు రాజశేఖర్, హుస్సేన్, జయరాం, మాజీ సర్పంచ్ సాగర్, మైనారిటీ సెల్ ఖాజా భక్ష్, ఎస్సీ సెల్ రావెళ్ళ మధు, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, సూరిబాబు,అన్వార్ రాచపల్లి శ్రీనివాస్, రేణిగుంట్ల రాంబాబు , సుందర్ పాసి, నిజాం, %ం% కిమ్, తలుగు అశోక్, ఎండీ రషీద్, ప్రశాంత్, చంద్రశేఖర్, మహిళా నాయకులు ఎండీ రెహనా సుల్తానా, శైలజ, సంధ్య, జ్యోతి, మాధవి, ఎండీ ఖతీజ, నందిని, కళావతి, వెన్నెల, కాత్యాయని, శైలజ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొబ్బరి అభివృద్ధి బోర్డును నెలకొల్పాలి

## ఆయిల్ పామ్ విత్తనాల సరఫరాదారుల ఎంప్యానెల్మెంట్‌ని ఏర్పాటు చేయాలి

- ఆయిల్ పామ్ రైతులకు ఆయిల్ పామ్ గెలల కనిష్ఠ మద్దతు ధర రూ.25,000 నిర్ణయించాలి
- ఆయిల్ పామ్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి
- హార్టికల్చర్ యూనివర్సిటీకి నిధుల మంజూరు చేయాలి
- రాష్ట్ర పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి ని కోరిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, మహా:** కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ , సహాయమంత్రి భగీరథ్ చౌదరి తెలంగాణ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రిని సాదరంగా కలిసి, రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి లేఖ ద్వారా కొన్ని అభ్యర్థనలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలిః
తెలంగాణలో ప్రస్తుతం 3,300 ఎకరాల కొబ్బరి సాగు జరుగుతుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. అందులో భద్రాద్రి కొత్తగూడెం (1,757 ఎకరాలు) , ఖమ్మం (696 ఎకరాలు) జిల్లాలు కలిపి సుమారు 75% సాగును చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాలలో కూడా కొబ్బరిసాగును విస్తరించేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో హైదరాబాద్ కార్యాలయంగా కొబ్బరిబోర్డు కార్యాలయం ఉండేదని, కాని విభజన అనంతరం అది విజయవాడకు తరలించబడిందని తెలిపారు. దీంతో రాష్ట్ర కొబ్బరి రైతులు సకాలంలో సేవలు అందుకోలేకపోతున్నారని మంత్రి అభిప్రాయపడ్డారు.

### ఎంపెనెల్‌మెంట్ కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి

ఆయిల్ పామ్ సాగు కోసం కేంద్రం చేపట్టిన "నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్ కింద తెలంగాణ రాష్ట్రం 1.25 లక్షల హెక్టార్లకు లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 75,000 హెక్టార్లలో సాగు చేపట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని మంత్రిగారు తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు కీలకమని, దేశీయంగా సరిపడా విత్తనాలు అందుబాటులో లేనందున, ఆయిల్ పామ్ కంపెనీలు విదేశాలనుండి విత్తనాలను దిగుమతి చేసుకుంటున్నాయన్నారు. అయితే, నాణ్యమైన విత్తనాలను అందించే సరఫరాదారుల సమాచారం లేనందున, కంపెనీలు కేవలం 5%-%6 సరఫరదారులపైనే



ఆధారపడుతున్నారని మంత్రిగారు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాణ్యమైన విత్తనాల సరఫరాదారులను గుర్తించి ఎంప్యానల్ చేయడం ద్వారా రైతులకు నష్టాలు రాకుండా ఆయిల్ పామ్ అభివృద్ధిని వేగవంతం చేయవచ్చని తుమ్మల కేంద్ర మంత్రికి లేఖ ద్వారా వివరించారు.

### ధర రూ.25,000 నిర్ణయించాలి

రాష్ట్ర ప్రభుత్వం కింద మరో 20 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగయ్యేలా చర్యలు తీసుకుంటుందని, కానీ ప్రస్తుతం ఆయిల్ పామ్ రైతులు అందుకునే ధర సి పి ఓ గ్లోబల్ మార్కెట్ ధరలపై ఆధారపడుతోందని, గత ఐదేళ్ల ధరల గణాంకాలు చూస్తే, ఆయిల్ పాం గెలల ధరలు తీవ్రంగా హెచ్చు తగ్గులకు లోనవుతున్నాయని మంత్రిగారు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితిల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేయడానికి వెనుకంజ వేస్తుండటంతో, లక్ష్యాలు ప్రమాదంలో పడే అవకాశముందని మంత్రి తెలిపారు. మన దేశంలో ఉపయోగించే నూనే ఉత్పత్తులలో కేవలం 40 శాతం మాత్రమే దేశియంగా ఉత్పత్తి చేస్తుండగా, మిగతా 60 శాతం ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అందులో 54 శాతం కేవలం ఇండోనేషియా , మలేషియా దేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నామన్నారు.

### శ్రీ కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు మంజూరు చేయాలి

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (2014)లోని 13వ షెడ్యూల్ ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తుచేశారు. దీనికోసం రూ.1823.20 కోట్ల బడ్జెట్‌తో ప్రాజెక్ట్ రిపోర్టు సమర్పించబడిందని, అయితే ఇప్పటివరకు కేవలం రూ.135 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని మంత్రిగారు తెలిపారు. ప్రస్తుతం ఈ విశ్వవిద్యాలయం కనీస వసతులతో కొనసాగుతోందని, పూర్తిస్థాయిలో విద్యా, పరిశోధన, విస్తరణ సేవలు అందించేందుకు మిగతా నిధుల విడుదల అత్యవసరం అని కేంద్ర మంత్రికి వివరించారు. 2023-24లో ఈ యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఒక హార్టికల్చర్ కాలేజ్ మరియు పాలిటెక్నిక్ కాలేజీని మంజూరు చేసిందని, అలాగే 5 కొత్త పరిశోధనా కేంద్రాలు , 1 హార్టికల్చర్ ఇంజనీరింగ్ కాలేజ్‌ను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తున్నదని తెలిపారు. ఇందుకోసం రూ. 100 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా కోరడం జరిగింది. ఈ ఐదు అంశాలను రాష్ట్ర ప్రయోజనార్థం కేంద్ర మంత్రికి విన్నవించడం జరిగిందని, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనకు ఈ ఐదు అంశాలు అత్యంత కీలకమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. "రైతు సంక్షేమానికి మద్దతు ఇవ్వడం, వ్యవసాయ రంగం అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి" అని ఆయన కేంద్ర మంత్రి ని కోరారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది

**టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య**



**నేలకొండపల్లి, జనవరి 9 మహా:** దివ్యాంగుల కు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ. చలమయ్య పేర్కొన్నారు. 40 శాతం కలిగిన ప్రతీ దివ్యాంగులకు పరికరాలను అందించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం ప్రకటిస్తూ సోమవారం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గత పాలకులు దివ్యాంగులకు 80 శాతం ఉంటేనే పరికరాలు అందించే వారని అన్నారు. కానీ నేటి ప్రభుత్వం 40 శాతం ఉంటే ప్రతీ దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, బ్యాటరీ వాహనాలు, వీల్ చైర్స్ తదితర పరికరాలు అందించేందుకు జీవో తీసుకొచ్చారని అన్నారు. దివ్యాంగులు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, కుక్కల హనుమంతరావు, గండు జానయ్య, సంఘం నాయకులు భాస్కరావు, కొరివి వీరన్న. బాలయ్య, పుల్లయ్య, రమణచారీ, బ్రహ్మం, తిరపమ్మ తదితరులు' పాల్గొన్నారు.

# మహాదేవపురం స్కూల్ ను సందర్శించిన రాష్ట్ర ఎడ్యుకేషనల్ కమిషన్ చైర్మన్

**మధిర, మహా:** మధిర మండల పరిధిలోని మహాదేవపురంస్కూల్ నందు రాష్ట్ర ఏడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సోమవారం సందర్శించారు. మహాదేవ పురం స్కూల్ సెమీ రెసిడెన్షియల్ స్కూల్గా మారబోతున్న సందర్భంలో ప్రజల ప్రజాభిప్రాయాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి
# టియుడబ్ల్యూజె కృషి

**టియుడబ్ల్యూజె (ఐజెయు) సభ్యత్వం నమోదు**



**మధిర , మహా:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం కొంతమంది జర్నలిస్టులకు సభ్యత్వాన్ని అందజేశారు. ముందుగా ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకున్న టీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడుగు తెలుసుకున్నారు. అనంతరం ఇప్పటివరకు మధిరలో చేపట్టిన సభ్యత నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా రామ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అనేక సంవత్సరాలుగా టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి పలు సమస్యలను పరిష్కారం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు సాధించిన ఘనత టియుడబ్ల్యూజె కే దక్కుతుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని తాము కోరగా, ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లభించిందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజే (ఐజేయు) పోరాటాలు చేసి విజయం సాధించిందన్నారు. కరోనా బారిన పడిన జర్నలిస్టులకు తమ యూనియన్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం సభ్యత్వం ద్వారా వచ్చిన రూ. 8,200 నగదును పాగి బాలస్వామి జిల్లా బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యు లు సామినేని మురారి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం

## వచ్చే బడ్జెట్లో జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు

- ప్రజల ఎజెండానే చట్టంగా చేసి పరిపాలన సాగిస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వచ్చే బడ్జెట్లో రాష్ట్రంలోని జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అవకాశాలు పెరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.


సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి సమ సమాజం స్థాపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల ఎజెండానే చట్టంగా చేసి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అన్నారు.

ఎన్నికల ముందు చెప్పినట్టుగా అధికారంలోకి రాగానే బీసీ కుల గణన చేసి వారు జనాభాలో 56 శాతం ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పింది, స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపామని ఇది ఇందిరమ్మ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

తెలంగాణ మోడల్ దేశవ్యాప్తంగా జరగాలి అని రాహుల్ గాంధీ ఒక్కొక్కటిగా వివరాలతో చెబుతుంటే మొదట నవ్వారు.. ఇప్పుడు తెలంగాణ మోడల్ దేశానికే దిక్సూచిగా మారిందని తెలిపారు. ఇది తెలంగాణ ప్రజల విజయం అని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో ఉన్న బీసీల సంఖ్యను కుల సర్వే చేసి తద్వారా వనరులు, సంపద, పాలన అధికారాల్లో అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఆమె ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల



ముందు రాహుల్ గాంధీ ప్రసంగాన్ని తానే ట్రాన్స్లేషన్ చేశానని సీఎం గుర్తు చేశారు. బీసీ కుల గణన తెలంగాణ నుంచే మొదలుపెడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా తను యావత్ క్యాబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించి శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రణాళిక శాఖను చూస్తున్న తాను 50 రోజుల రోజుల్లోనే ఒక చిన్న పొరపాటు లేకుండా విజయవంతంగా సర్వే పూర్తి చేసి దేశ చరిత్రలోనే ఓ రికార్డు సృష్టించామని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక ఏ రాష్ట్రంలో కుల గణనకు ఎవరు సాహసం చేయలేదని తెలిపారు, కుల సర్వే ప్రారంభించిన మొదట్లో చాలా



పొరపాట్లు జరుగుతాయి, పట్టుకుందామని చాలామంది చూశారు కానీ సర్వే కార్యక్రమాన్ని మా మంత్రి వర్గం ప్రతిష్టాత్మకంగా భావించి అనేక రాష్ట్రాల్లో తిరిగి ఎలాంటి పొరపాటు లేకుండా బీసీ సర్వేను పూర్తి చేసామని తెలిపారు. ప్రతి 150 ఇళ్ళను ఒక బ్లాక్ గా గుర్తించి, ప్రతి బ్లాక్ కు ఒక ఎనిమరేటర్, ప్రతి మండలానికి ఒక ఇంచార్జ్, జిల్లాకు అదనపు కలెక్టర్ ఇన్చార్జి, వీరందరిపై కలెక్టర్ పర్యవేక్షణ, ప్రతిరోజు 10 ఇళ్లకు మించి సర్వే చేయవద్దని ప్రభుత్వ యంత్రాంగానికి ఆదేశించి శాస్త్రీయంగా సర్వేను పూర్తి చేసినట్టు తెలిపారు. ఏడాది లోపలలోనే గౌడ సంఘ భవనం నిర్మాణం పూర్తి చేసుకోవాలని, ఇక్కడే నిరుద్యోగులకు ఒక కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయిస్తామని, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏడాదిలోపే ఏర్పాటు చేసుకోవాలని డిప్యూటీ సీఎం గౌడ సంఘ నాయకులను కోరారు. ఈ కార్యక్రమాలకు కావలసిన సహకారాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందిస్తుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని అద్భుతంగా ఎదిగే ప్రాంగణంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం కోరారు. చైతన్యానికి మారుపేరు, బలహీన వర్గాలకు పుట్టినిల్లు ఖమ్మం జిల్లా అని డిప్యూటీ సీఎం తెలిపారు. ధీరోదాత్తుడైన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని బలహీన వర్గాలు స్ఫూర్తిని పొందాలి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న వరంగల్ జిల్లాకు 40 కిలోమీటర్ల దూరంలో సామాన్య కుటుంబంలో జన్మించి సమాజాన్ని ప్రభావితం చేశారని తెలిపారు. వరంగల్ నుంచి మొదలుపెడితే గోల్కొండ వరకు అనేక కోటలను కొల్లగట్టి స్వాధీన పరుచుకుని పరిపాలన సాగించారని, బలహీన వర్గాలు కూడా పాలించగలవు అని పాపన్న సమాజాన్ని ప్రభావితం చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. మెట్ కాఫ్ అనే చరిత్రకారుడు పాపన్న జీవిత చరిత్రను వెలికి తీశాడని తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
10-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ann తెలుగు

# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి

## మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క)



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మహా):** నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సీతక్కమాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాలని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 9 (మహా):** బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపరిండెంట్ రంగ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# చేను గెట్ల తగాదాల విషయమై దాడి

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మంగళితండాలో పక్క పక్కన పంట చేలు గల ఇద్దరు మధ్య గెట్టు తగాదా విషయమై దాడి చేసిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మంగళితండాకు చెందిన ఎర్రనాగుల హుస్సేన్, తేజావత్ మోహన్‌లాల్ కుటుంబాల మధ్య కొంతకాలంగా చేల మధ్య గెట్టు విషయమై తగాదాలు నడుస్తున్నాయి. ఈ విషయమై సోమవారం మంగళితండాలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అప్పటికే దాడికి పథకం వేసుకున్న ఎర్రనాగుల హుస్సేన్, అతని కుమారులు నాగరాజు, వీరన్న లు కత్తులు, గొడ్డళ్లకు పంచాయతీకివచ్చి అక్కడ ఉన్న మోహన్‌లాల్, అతని భార్య భారతి, కుమారుడు నాగేందర్‌లపై దాడి పాల్పడారు. ఈ దాడిలో ఆ ముగ్గురు తీవ్రంగా గాయపడగా వారిని గ్రామస్తులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. బాధితుడు మోహన్ లాల్ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బీ.గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సకాలంలో రైతులకు విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలి



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం ఎమ్మార్వో కు అఖిల భారత కూలి సంఘం నాయకులు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఎట్టి. నరసింహారావు మండల నాయకులు గుగుతోతు. రాంచందర్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది కానుక ఇప్పటికే అనేక రకరకాల విత్తనాలు, ఎరువుల కంపెనీలు పుట్టుకొస్తున్నాయి వీటి ద్వారా అనేక ఇబ్బందులు పడుతున్నా రైతులు ఆందోళన చెందుతున్నారు . ఇప్పటికే మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో దళారులు వచ్చి రైతులను మోసం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులపై కార్పొరేట్ బహుళ జాతి సంస్థల గుత్తాధిపత్యం భారతదేశంలో వ్యవసాయ రంగానికి పెను ముప్పుగా తయారైంది. కార్పొరేట్ నుండి వ్యవసాయ రంగానికి కాపాడుకుందాం రైతాంగ రక్షణ కై అఖిల భారత రైతు కూలీ సంఘం ఇచ్చే పోరాట పిలుపు లో భాగస్వాములు కావాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం. రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు డి. ప్రసాద్, న్యూడెమోక్రసి మండల కార్యదర్శి కల్తీ. వెంకటేశ్వర్లు, వెంకట్రామ్,రాజు సజన్, నర్సింగ్, ధారవత్. భీక్య, పడిత్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హాయంలోనే సొంతింటి కల నెరవేరుతుంది



**నేలకొండపల్లి, జూన్ 9 మహా:** కాంగ్రెస్ హాయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో ఇందిరవ ఇళ్ల లబ్దిదారులకు సోమవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,కొత్తపల్లి సుబ్బయ్య, మార్తి వెంకటరామయ్య,మార్తి సావిత్రి ,మాజి సర్పంచ్ జ్యోతి-మైసయ్య, మార్తి కోటి, బాజా శ్రీనివాస్,కణతాల లీలావతి,షేక్ సమీనా, షేక్ సైదా,మహబూబ్ పాషా, లాల్ పాషా,షేక్ భాషా,దామోదర్,రవితేజ, షాజాహాన్,జూలూరి రాము, మార్తి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్వరరెడ్డి తాతా మధు సమావేశం

**ఖమ్మం సిటీ, మహా:** అమెరికాలోని అట్లాంటా నగరంలో ప్రవాస భారతీయులతో సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వరరెడ్డి సమావేశమయ్యారు. తెలుగు కమ్యూనిటీ ఆహ్వానంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జగదీశ్వరరెడ్డి, "తెలంగాణా సాధన, అభివృద్ధి రెండింటికీ కేసీఆర్ నాయకత్వమే ఆధారము. తెలంగాణా బ్రాండ్ అంబాసడర్ ఎప్పటికీ కేసీఆర్‌నే" అని తెలిపారు. అంతేకాకుండా, తాతా మధుసూదన్ దంపతులు జగదీశ్వరరెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం ప్రవాసులతో మమేకమై తెలంగాణా ఉద్యమ గాధను గుర్తు చేసే విధంగా సాగింది.



## మంత్రుల పర్యటనలు అడ్డుకుంటాం



**దమ్మపేట ,జూన్ 9 మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం కావడంతో జిల్లాలో మంత్రుల కార్యక్రమాలను అడ్డుకుంటామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర బిఆర్ఎస్ కమిటీ పిలుపుమేరకు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం ,నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు నేతృత్వంలో మండల పార్టీ నాయకులలు దారా యుగంధర్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మందలపల్లి జంక్షన్ వద్ద నిరసన చేపట్టారు. తదుపరి స్థానిక మండల తహాశీల్దార్ కార్యాలయంలో మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం గా చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలకులు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ,సీతారామా ప్రాజెక్టు పనులను పూర్తి చేసి వ్యవసాయ సాగు నీరు జిల్లాలో రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అమలు కాని హామీలను చూపించి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే పరిస్థితి లు ఎదురైనప్పుడు జిల్లాలో మంత్రుల పర్యటన లను అడ్డుకుంటామని ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు,నాయకులు దారా యుగుందర్,రావుల శ్రీనివాసరావు, తుమ్మల లక్ష్మన్ రావు,అబ్దుల్ జిన్నా, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను కలిసిన తల్లాడ ఆర్యవైశ్యులు



**తల్లాడ, మహా:** రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను తల్లాడ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు కలిశారు. ఆదివారం రాత్రి ఖమ్మంలో జరిగిన ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లాడ ఆర్యవైశ్యులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెకు వినతి పత్రాన్ని అందించారు. ఆర్యవైశ్యుల్లో పేదలు ఉన్నారని, వారికి కూడా ప్రభుత్వ పథకాలు వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం తదితర పథకాలు కూడా పేదలకు వచ్చే విధంగా చూడాలన్నారు. దీనికి స్పందించిన ఆమె ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, జిల్లా కార్యదర్శి ధారా శ్రీనివాసరావు, నంబూరు కనకదుర్గ ప్రసాద్, తల్లాడ ఆర్యవైశ్యులు ఉన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**మహా - రూరల్:** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సోమవారం గోళ్ళపాడు రైతు వేదిక వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అనే కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారు మరియు వ్యవసాయ శాఖ, జిల్లా అధికారుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా" కె. రవి కుమార్ గారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి - సాగు ఖర్చును తగ్గించండి అవసరం మేరకు రసాయనాల ను వినియోగించండి – నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు , సాగు నీటిని ఆదా చేయండి – బావితరాలకు అందించండి చెట్లను పెంచండి – పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. శ్రీమతి పి ఎస్ ఎమ్ ఫణిశ్రీ వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త పంట మార్పిడిని పాటించండి - సుస్థిర ఆదాయాన్ని పొందండి, రసిదులను భద్రపరచండి– కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాల పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా, కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి.సరిత తగిన మోతాదు లో రసాయన ఎరువులు వాడాలి, విత్తన ఎంపిక, పంట వ్యర్థలను కాల్చ కూడదు వంటి అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ పంట వైవిధ్యకరణ చేపట్టాలని మరియు మార్కెట్ కి అనుకూలమైన మంచి ధర వచ్చే పంటల గురుంచి తెలిపారు.

# కూనంనేనికే దక్కిన న్యాయ విజయం

### న్యాయస్థానంలో ప్రత్యర్థులకు భంగపాటు

### రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ, పేదల ఆనందోత్సవాలు



**ఖమ్మం, మహా:** 2023 నవంబర్ మాసంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు అపూర్వ విజయాన్ని అందిస్తే ప్రజల విశ్వాసాన్ని అపహాస్యం పాలు చేయాలని కొందరు ప్రయత్నించారు. ప్రజాభిమానం పక్షానే న్యాయం నిలబడుతుందన్న నానుడి నిజం చేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కమ్యూనిస్టు వ్యతిరేకులను భంగపాటుకు గురి చేసింది. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో కూనంనేనికి మరో విజయం దక్కింది. 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నియోజక వర్గం నుంచి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన కూనంనేని సాంబశివరావుకు నియోజక వర్గ ప్రజలు పట్టం కట్టారు. కూనంనేని ప్రజాభిమానం ముందు నిలబడలేక ఎన్నికల్లో చతికిలబడిన కొందరు ఎన్నికల అఫిడవిట్లో తప్పుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ తర్వాత న్యాయస్థానం కూనంనేనిపై దాఖలైన పిటిషన్ ను కొట్టివేస్తూ సోమవారం తీర్పునిచ్చింది. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ శ్రేణులు, రైతు, కార్మిక వర్గాలు, పేదలు ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. పలు చోట్ల ర్యాలీలు నిర్వహించారు. కొత్తగూడెం నుంచి రెండవ దఫా శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత అటు చట్ట సభల్లోనూ ఇటు ప్రజాబహుళ్యంలోనూ కూనంనేని ప్రజలకు తలలో నాలుకలా మారారు. ఒక పక్క మిత్రపక్షంగా వ్యవహరిస్తూనే ప్రజా సమస్యలపై ప్రశ్నలు ఎక్కుపెట్టడంలోనూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలోనూ ఎక్కడ రాజీ ధోరణిని అవలంభించకపోవడం కూనంనేని పట్ల ప్రజల్లో అమిత గౌరవం ఏర్పడింది. శాసనసభలో కూనంనేని మాట్లాడుతుంటే ప్రజలు హర్షిస్తున్నారు. సింగరేణి సమస్య మొదలు రైతాంగం, వ్యవసాయ కార్మికులు, విద్యార్థి యువజనులు, మహిళలు ఇలా సమస్య ఎవరిదైనా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి దాని పరిష్కారానికి కృషి చేయడంలో కూనంనేని కృతకృత్యులయ్యారు. అవసరమైనప్పుడు మద్దతునిస్తూనే ప్రశ్నించాల్సినప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కూనంనేని వారధిలా మారారు. 18 మాసాల కాలంలో కూనంనేని పనితీరు రాజకీయాలకు అతీతంగా పలువురి ప్రశంసలు పొందింది. ఇటువంటి సమయంలో కోర్టు తీర్పు సోమవారం రాబోతుందని తెలిసి ప్రజలు ఒక్కింత ఆందోళనకు గురయ్యారు. ప్రజల పక్షాన నిలబడిన ప్రజా నాయకుని పట్ల తీర్పు ఏవిధంగా వస్తుందోనన్న ఆలోచన కొందరిలో కలిగింది. న్యాయస్థానం సానుకూల తీర్పునిచ్చిందని ప్రత్యర్థులు భంగపాటుకు గురయ్యారన్న వార్త తెలియగానే రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. కూనంనేని ఎన్నికకు సంబంధించి వెలువడిన తీర్పు భవిష్యత్తులో ప్రజాభిప్రాయాన్ని కాదని రకరకాల చిక్కులు సృష్టిస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేసే వారికి ఈ తీర్పు గొడ్డలి పెట్టుగా మారింది. ఇదే సమయంలో ఈ తీర్పు కూనంనేని సాంబశివరావు బాధ్యతను మరింత పెంచింది. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ పట్టణాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఇది ప్రజా విజయంగా సిపిఐ, వివిధ సంఘాల నేతలు అభివర్ణించారు. ఈ తీర్పు పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, వివిధ ప్రజా సంఘాల నేతలు, సింగరేణి కార్మిక సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పార్టీల నేతలు హర్షం వెలిబుచ్చారు.

## సీతారామ జలాల కోసం బీఆర్ఎస్ పోరుబాట



**ఇల్లందు , మహా:** జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి నది నుంచి భద్రాద్రి కొత్తగూడెం రైతులకు తాగు, సాగు నీటిని అందించాలని డిమాండ్ చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ నూతన ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. భద్రాచలం ప్రాంతానికి సమీపంగా పారుతున్న గోదావరి నుంచి చుక్క నీరు కూడా అందకుండా, ఆ నీటిని మైదాన ప్రాంతాలకు, ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఎద్దేవా చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ డిమాండ్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు పిలుపు మేరకు సోమవారం ఇల్లెందు పట్టణంలో విస్తృత బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ప్రముఖుడు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ, "గోదావరి నది జిల్లాలోనే పారుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి బుజ్జగించి, 100 కిలోమీటర్ల మేర కాల్వలు నిర్మించాం. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు నీళ్లు ఇవ్వకుండా, మిగిలిన నీటిని మైదాన ప్రాంతాలకు తరలిస్తోంది.

# గ్రామాల్లోనూ కార్పొరేట్ విద్యా భారం!

## తల్లిదండ్రుల గుండెల్లో కార్పొరేట్ ఫీజుల కుంపటి

- విద్యా పేరుతో వ్యాపారం - నియంత్రణ లోపమే కారణమా?
- విపరీతమైన ఫీజులతో విలవిలలాడుతున్న గ్రామీణ కుటుంబాలు
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెరిగిపోతున్న కార్పొరేట్ బడుల విస్తరణ




**ఖమ్మం, మహా:** విద్య – ఇది మనిషిని ఆలోచింపజేసే సాధనం, సమాజాన్ని మారుస్తున్న శక్తి. కానీ అదే విద్య ఓ వ్యాపార యంత్రంగా మారితే? నగరాల్లో ఆర్భాటంగా సాగిన కార్పొరేట్ బడుల ప్రభావం ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించింది. చిన్న పట్టణాలనూ చుట్టేస్తూ... స్థానికంగా నడుస్తున్న చిన్న ప్రైవేట్ పాఠశాలల భవిష్యత్తును కబళిస్తోంది. గత మూడేళ్లలో ఖమ్మం జిల్లాలోనే 100కి పైగా కార్పొరేట్ విద్యాసంస్థలు వెలిసాయి. తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం, విద్యను చూసే దృష్టిలో మార్పు, ప్రభుత్వ నియంత్రణల లోపం వంటివి ఈ వ్యవస్థను ప్రశ్నించాల్సిన దశకు తీసుకొచ్చాయి. విద్య నిమిత్తమా, వ్యాపార నిమిత్తమా అనే సందేహం తల్లిదండ్రులనే కాదు, సమాజాన్నే కలవరపెడుతోంది.

### కార్పొరేట్ విద్యాసంస్థల విస్తరణ

ముందుగా నగరాల్లోనే పరిమితంగా కనిపించిన కార్పొరేట్ విద్యాసంస్థలు ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల తలుపులు తట్టుతున్నాయి. మూడు సంవత్సరాల క్రితం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కొత్త రెవెన్యూ డివిజన్లలో అసలు కార్పొరేట్ స్కూళ్లే లేవు. కానీ ఇప్పుడు సత్తుపల్లి, వైరా,మధిర,కల్లూరు,పాల్వంచ,భద్రాచలం వంటి మండల కేంద్రాల్లోనూ కార్పొరేట్ పాఠశాలలు ఏర్పాటు కావడం చూశాం.

వాస్తవానికి ఇది విద్యకు లాభం కాకపోవచ్చు. స్థానికంగా యువత స్వయంగా స్థాపించిన చిన్న స్కూల్స్ మీద దెబ్బ పడుతుంది. ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. కార్పొరేట్ బడుల సౌకర్యాలు, ఇంగ్లీషు మీడియం, జీపీఎస్ బస్సులు, సిసిటివీలతో కూడిన తరగతులు పిల్లలకు ఆకర్షణగా మారుతున్నా – దీని వెనుక దాగిన వాస్తవం మాత్రం తీవ్ర ఆర్థిక భారం.

### పెరిగిన ఫీజుల భారం - తల్లిదండ్రుల మానసిక వేదన

కార్పొరేట్ స్కూల్స్ ఉన్నాడని చెప్పుకుంటూ తల్లిదండ్రులకు ఏడాదికి 80వేల నుంచి 1లక్ష దాకా ఫీజులు వసూలు చేస్తూ, మళ్లీ యూనిఫామ్, బుక్స్, యాన్యువల్ డే, స్మార్ట్ క్లాస్, రిమైండర్ అప్స్ పేరుతో వేరు వేరు చార్జీలు వసూలు చేస్తున్నారు. గతంలో గ్రామీణ ప్రైవేట్ స్కూళ్లలో ఒక విద్యార్థికి ఏడాది మొత్తం ఖర్చు 10వేల లోపే ఉండేది. ఇప్పుడు అదే విద్యకి నామమాత్రమైన రంగులు అద్ది 70వేలు, 80వేలు వసూలు చేస్తుండటం ఏం సూచిస్తోంది?

పిల్లలు 'ఫ్రెండ్స్ ఆ స్కూల్' అన్న తర్కంతో కార్పొరేట్ స్కూల్‌లకే మొగ్గుచూపుతున్నారు. పేర్లు మార్చిన పాత పాఠశాలలు, 'ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్', 'కాంప్రెహెన్సివ్ పర్ఫామెన్స్ స్కూల్', 'డిజిటల్ జెనరేషన్ అకాడమీ' వంటి పటాకుల పేర్లు తగిలించుకుని తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. వారి ఆర్థిక స్థితిని ఆలోచించకుండా ఏడాదికోసారి ఈ-ఎంఐ మోడలులో ఫీజుల వసూలు కార్యక్రమం సాగుతోంది.

### ప్రభుత్వ నియంత్రణ యంత్రాంగం విఫలమా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక నిబంధనలు ఉండేవి. ఇప్పుడు తెలంగాణలో అవి పాటించకపోవడం వల్ల అనియంత్రితంగా ఫీజులు పెంచడం కనిపిస్తోంది. జిల్లాల్లో డీఈవోలు, ఎంఈవోలు ఉన్నప్పటికీ కార్పొరేట్ స్కూల్స్ ఫీజులపై ప్రశ్నించరు. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఏదైనా చెప్తేనేగానీ స్పందించదు. తల్లిదండ్రులు విద్యా శాఖకు ఫిర్యాదు చేస్తే 'మీ పిల్లలే మార్గం' అన్న రీతిలో దూరంగా ఉంటోంది. అసలే కార్పొరేట్ స్కూల్స్ స్థానిక రాజకీయ నాయకులతో సంబంధాలు ఏర్పరుచుకుని అధికార యంత్రాంగాన్ని ప్రభావితం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ మధ్యతరగతి తల్లిదండ్రులకు 'విద్యా సంక్షేమం'

### పాఠశాలల తరలింపు, అనుమతుల తేడా

వాస్తవానికి గ్రామీణ ప్రాంతాల్లో స్కూల్ ప్రారంభించాలంటే మౌలిక వసతులపై, భద్రతపై అనేక నిబంధనలు ఉండాలి. కానీ ఈ మినిమమ్ స్టాండర్డ్స్‌నే కాలరాసే విధంగా కార్పొరేట్ బడులు వ్యవహరిస్తున్నాయి. భవన నిర్మాణ నియమావళి, అగ్నిశమన పర్మిషన్, విద్యార్థుల రక్షణ మార్గదర్శకాలు అన్నీ హాస్యంలో మారిపోయాయి.

### విద్యలో సమసమాజ దృష్టికోణం అవసరం

తక్షణ పరిష్కారంగా ప్రభుత్వం నియంత్రిత ఫీజు విధానాన్ని కఠినంగా అమలు చేయాలి. జిల్లా స్థాయిలో ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేసి స్కూల్ ఫీజులపై సమీక్ష నిర్వహించాలి. ఎటువంటి ఫీజు వసూలు జరిగితే రసీదు ఇవ్వడాన్ని తప్పనిసరి చేయాలి. విద్యా శాఖ ఎటువంటి ఫిర్యాదు వచ్చినా సమక్షంగా విచారించే విధంగా విధానం ఉండాలి. పిల్లల కోసం తల్లిదండ్రులు ఇస్తున్న త్యాగాన్ని మరచిపోకూడదు. విద్యను వ్యాపారంగా కాక, హక్కుగా చూడాలి. కార్పొరేట్ శక్తులు విద్యను పథకంగా మార్చే ముందే ప్రభుత్వం, సమాజం స్పందించాలి.

# సిఐ శివప్రసాద్ ను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మహా):** జూన్ 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ అవార్డును దక్కించుకున్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ,



నిబద్ధతతో పనిచేసే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు,గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

# మిన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మహా):** కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై ప్రత్యర్థి ప్రోద్భలంతో ఓ వ్యక్తి వేసిన అనర్హత పిటిషన్ ఏడాదిన్నర నిరీక్షణ అనంతరం తెలంగాణ హై కోర్ట్ సోమవారం డిస్మిస్ చేసింది. అనర్హత పిటిషన్ డిస్మిస్ కావడంతో నియోజకవర్గంలో సిపిఐ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' నుంచి మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లలో బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని చాటుకున్నారు. ర్యాలీ సందర్భంగా సెంటర్లలో జరిగిన సభల్లో నాయకులు మాట్లాడుతూ దొడ్డిదారిన అందలం ఎక్కుదామనుకున్న ప్రత్యర్థులకు గౌరవ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చెంపపెట్టులాంటిదని, ఇది ప్రజల గెలుపన్నారు. అప్రజాస్వామికంగా పదవి పొందాలనుకోవడం అవివేకమని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవ హైకోర్టు పరిగణలోకి తీసుకొని న్యాయమైన తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు.